
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 13 సెప్టెంబరు 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

## బాబోయ్ బియ్యం
# కొనలేం..!

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వచేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నా రు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలుతరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది...




- అన్ని రకాలు కిలో రూ.50 పైనే
- పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ధాన్యం
- వ్యాపారుల వద్ద ధాన్యం నిల్వ
- పాత బియ్యం పేరుతో మోసం
- బ్రాండ్ల పేరుతో బియ్యం విక్రయం
- పాలిష్ చేసి చౌక ధరల బియ్యం బీపీటీల్లో కల్తీ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పోరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్‌లో కిలో రూ.54 నుంచి రూ.58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్‌లో బీపీటీ పాత బియ్యం కిలో రూ.55, కొత్తవి రూ.52, హెచ్‌ఎంటీ రకం కిలో రూ.56, జేజీఎల్ కిలో రూ.57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ.2 నుంచి రూ.4 వరకు పెంచి విక్రయిస్తున్నారు. కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ.61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం

మిగతా 3లో..

## జిల్లాకు రూ.1077.76 లక్షల ఆర్థిక సాయం కావాలి

- కేంద్ర వరద అంచనా బృందానికి నివేదించిన కలెక్టర్
- దెబ్బతిన్న ఈ వ్యవస్థల్ని ఆదుకోవాలి




**ఉమ్మడి.గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో వరద ముంపు వలన వ్యవసాయ, ఉద్యాన, చేనేత ఇతర రంగాలకు, మౌలిక సౌకర్యాలకు జరిగిన నష్టాలు, పునరావసం, రెస్క్యూకు రూ. 10777.76 లక్షల ఆర్థిక సహాయం అవసరమని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం కు వివరించారు. గురువారం కేంద్ర ప్రభుత్వ ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసీటీ) సభ్యులు అగ్రికల్చర్ మరియు ఫార్మర్ శాఖ డైరక్టర్ డా. ఎ ఎల్ వగ్మేర్, ఆర్థిక మంత్రిత్వ ఎక్సిపెండీచర్ శాఖ కన్సల్టెంట్ ఆర్ బీ కాల్, రూరల్ డెవల్మెంట్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి - జిల్లాలో కురిసిన భారీ వర్షాలు వలన, కృష్ణా నది వరద నీటి ప్రవాహం వలన ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించారు. తొలుత ఐఎంసీటీ సభ్యులు కలెక్టరేట్ ఎస్.ఆర్.శంకరన్ హాలులో రెవిన్యూ,

మిగతా 3లో..



## వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**తుళ్లూరు మేజర్ న్యూస్.** తాడికొండ నియోజకవర్గ టిడిపి నేత దళిత జేఏసీ నేత ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. గురువారం లంక గ్రామ ప్రజలకు మల్లికార్జున రెడ్డి ప్రోత్సాహంతో నిత్యవసర సరుకులు అందజేసినట్లు పులిచిన్న వెల్లడిం చారు ఇటీవల కృష్ణానది వరద నీటి వల్ల నీట మునిగిన ఉద్దండరాయునిపాలెం లంక గ్రామ ప్రజలకు అనంతపురం జిల్లా ,రాప్తాడు నియోజకవర్గానికి చెందిన చింతపాటి మల్లికార్జున్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని ఈ ప్రాంత ప్రజలకు సహాయం చేయాలని కోరగా వారి క్షేమం నిమిత్తం 5 లక్షల విలువుగల నిత్యవసర సరుకులు (బియ్యం , కందిపప్పు, మంచినూనె) రాప్తాడు నియోజకవ ర్గానికి చెందిన రాజేంద్ర సహాయ సహకారాలు అందించినట్లు వెల్లడించారు.

## సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎస్ఆర్ఎం విద్యార్థి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీఏ చదువుతున్న విద్యార్థి వి. హిమతేజ సౌత్ ఆసియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ – 2024 పోటీలకు ఎంపికయ్యాడు. చెన్నై జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో సెప్టెంబరు 12 నుంచి ఈ పోటీలు జరుగుతున్నాయి. భారత్ తరపున ఎంపికైన రన్నర్స్ లో హిమతేజ ఒకరు కావడం విశేషం. 4x400 మీటర్ల రన్నింగ్ విభాగంలో హిమతేజ ప్రతిభను కనబరిచి సౌత్ ఆసియన్ పోటీలకు ఎంపికయ్యాడు. సుమారు పదికి పైగా దేశాల క్రీడాకారులు పాల్గొంటున్న పోటీలకు హిమతేజ ఎంపిక కావడం హర్షణీయమని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ ధీరజ్ పేర్కొన్నారు.

## సీతారాం ఏచూరి మరణంతో పేదల సూర్యుడు అస్తమించాడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పేద, బడుగు, బలహీన వర్గాల, పీడిత, తాడిత ప్రజల పోరాట యోధులు, కార్మిక, కర్షక పక్షపాతి, విద్యా వంతులు, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంతో పేదల సూర్యుడు అస్తమించాడని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు.అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం కన్నుమూసిన సీతారాం ఏచూరి మరణం పట్ల అయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమ నాయకుడిగా ఎదిగి తన జీవిత పర్యంతం ప్రజల కోసం అవిశ్రాంతగా పోరాడిన యోధుడు ఏచూరి అంటూ కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు నిలబడే సీతారాం ఏచూరి లాంటి నేతలు ఉద్యమాల్లో, రాజకీయాల్లో అరుదుగా ఉంటారన్నారు. సీతారాం ఏచూరి మరణంతో దేశం ఒక రాజకీయ స్తిత ప్రజ్ఞుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరికి కన్నీటి నివాళు లర్పిస్తూ వారి ఆత్మకు సద్గతి కలగాలని ఆళ్ళ హరి భగవంతుడుని కోరారు.

## ఫిరంగిపురం లో వేడుకగా వినాయక నిమజ్జనం



**ఫిరంగిపురం మేజర్ న్యూస్ :** ఫిరంగిపురం పట్టణంలో రంగయ్య హాస్పిటల్ సెంటర్ నాయి బ్రాహ్మణ సంఘం నాయ కులు సిరి భాస్కర్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ నెల ఏడు నుండి 12 వరకు ఆరు రోజులపాటు విశేష పూజలు నిర్వహించి ఆరవ రోజైన గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం ప్రధాన రహదారి వెంట కన్నులపండువగా గణేష్ నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సువాసినులకు పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ



**గుంటూరు (సాంస్కృతిక0)మేజర్ న్యూస్:** స్థానిక అరండల్ పేట శ్రీ అష్టలక్ష్మి మందిరంలో కోటి కుంకుమార్చన లో భాగంగా గురువారం ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు అలంకరణ జరిగాయి. శ్రావణ మాస చివరి రోజున అమ్మవారికి అలంకరణ చేసిన గాజులు, పసుపు, కుంకుమ, గంధం సుహాసినిలకు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు

**విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బోర్డు అధ్యక్షులు కేశినేని శివనాథ్ ( చిన్ని)**

**నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ప్రధాన రోడ్లు అభివృద్ధి చేస్తాం.**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధిపై పలు కీలక నిర్ణయాలను ఆంధ్ర కికెట్ అసోసియేషన్ (ఏసిఏ) తీసుకుంది. గురువారం మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కార్యాలయంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ) తొలి అపెక్స్ కౌన్సిల్ సమావేశం విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బోర్డు అధ్యక్షులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో శివనాథ్ మాట్లాడుతూ మంగళగిరి స్టేడియంలో త్వరలో అంతర్జాతీయ మ్యాచ్ లు జరిగేందుకు వేగంగా పనులు చేపడాతాం అన్నారు. ఏకాగ్రీవ త్రీర్మానాలతో ముందుకు వెళ్తున్నామని, కడప, మంగళగిరి క్రికెట్ స్టేడియం అభివృద్ధి, స్టేడియం కమిటీలు, ఆకాడమీల ఏర్పాట్లుపై చర్చంచటం జరిగిందన్నారు. మంగళగిరి స్టేడియం పశ్చిమ బైపాస్ రోడ్డు నాలుగైదు నెలల్లో పూర్తవుతుంది. మంగళగిరి క్రికెట్ స్టేడియం కు వేళ్లే ప్రధాన రోడ్ల అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్ తో చర్చించి, నాలుగైదు నెలలో పూర్తిఅయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. మంగళగిరి స్టేడియంలో స్పోర్ట్స్ హాబ్ సెంటర్ నెలకొల్పుతున్నాం. 13 జిల్లాలలో మినీ ఆకాడమీలను ఏర్పాటు చేస్తున్నామని శివనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు వెంకట ప్రశాంత్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, జాయింట్ సెక్రటరీ విష్ణుకుమార్ రాజు, కోశాధికారి దండ మూడి శ్రీనివాస్, కౌన్సిలర్ గౌరు విష్ణుతేజ్ పాల్గొన్నారు.

# వరద నష్టం అపారం వెంటనే నష్టపరిహారం చెల్లించండి: సిపియం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాలో లక్ష ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని వెంటనే రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లాలో పరిశీలను కోసం వచ్చిన కేంద్ర బృందాన్ని పెదకాకాని మండలంలోని గుంటూరు ఛానల్ వద్ద కలిసి వినతిపత్రాన్ని సిపియం బృందం అందజేసింది. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ జిల్లాలో వరి, ప్రత్తి, మిర్చి, కంద, అరటి, పసుపు, నిమ్మ, తమలపాకులు, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఉద్యాన పంటలకు కౌలు తో సహ ఇప్పటికే రెండు లక్షలు, వరికి 70వేలు ఖర్చు చేశారన్నారు. పంటలన్నీ నీట మునిగి సర్వస్వం కొల్పోయి, రైతాంగం దిక్కుతోచని స్థితిలో వున్నారు. వ్యాపార పంటలకు ఎకరాకు లక్ష రూపాయాలు, వరికి 30వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు 20వేలు ఎకరానికి పెట్టుబడి సాయం చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు, ఎరువులు, అందుబాటులో వుంచాలని, 2లక్షల వరకు పంట ఋణాలు మాఫీ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ కేంద్ర బృందానికి సమస్యలను వివరంగా తెలియజేశారు. కేంద్ర బృందాన్ని కలిసిన వారిలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు జొన్నా శివశంకర్, యన్.శివాజి, బైరగాని శ్రీనివాసరావు, కె.అజయ్‌కుమార్, కె.సత్యనారాయణ, వెంకటరెడ్డి, అప్పిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన వినాయక నిమజ్జన కార్యక్రమం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామం లోని డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. గత 14 సంవత్సరాలుగా డాక్టర్స్ కాలనీలో కమిటీ సభ్యులఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న వినాయక ఉత్సవాలు గత ఆరు రోజులుగా పూజా కార్యక్రమాలు నిర్వ హించి గురువారం .హట్టహాసంగా నిమజ్జన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం విశ్రాంత ఉద్యోగులు. పరిశ వెంకటేశ్వరరావు పమిడిముక్కల రమేష్ బాబు పమిడిముక్కల రామకృష్ణ బన్నారావురి రామ్మోహన్రావు దేవిశెట్టి సాంబశివరావులు. హాజరై నారికేళమును కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో వర్షాలు కురుస్తున్న తరుణంలో వినాయక చవితి నుంచి వర్షాలు ఆగడంతో ప్రజలకు వినాయకుని ఆశీస్సులు మెండుగా ఉన్నాయని వెంకటేశ్వరరావు అన్నారు . ఈ కార్యక్రమంలో తెల్ల మేకల వెంకటేశ్వరరావు ఉదయగిరి శ్రీనివాసరావు యాజలి వీరేంద్ర ,నాగరాజు వెంకట్రావు, సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి ,కాకాని సురేష్ ,కాకాని శ్రీనివాసరావు, ఆర్ హనుమంతరావు, మృత్యుంజయ రావు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**తెనాలి రూరల్ న్యూస్ :** ఈ క్రాప్,కౌలురైతు కార్డుతో నిమిత్తం లేకుండా పంట నష్టపోయిన వాస్తవ సాగుదారులకు పరిహారం అందించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం తెనాలి మండలం తేలప్రోలు సచివాలయంలో నేలపాడు తేలప్రోలు కార్యదర్శులకు వినతి పత్రం అందించటం జరిగింది. పంటను బట్టి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని వాస్తవ సాగుదారుడైన ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని, రైతు నాయకుడు, మూలకా శివసాంబిరెడ్డి,విజ్ఞప్తి చేశారు. బ్యాంకులో ఉన్న కౌలు రైతుల రుణాలు, వడ్డీ మాఫీ చేయాలని, రుణాలు వాయిదా వేసి, రీ షెడ్యూల్ చేయాలని కోరారు. తిరిగి పంటలు వేసుకునేందుకు బ్యాంకు నుండి కొత్తగా రుణాలు ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మహబూబ్ ఖాన్,ఘట్టమనేని కోటయ్య, తెనాలి ఎం కుమారి, కొండయ్య, వెలివెల ఏడుకొండలు, షేక్ జైనులు, తెనాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత నివారణ. సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ.

**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు నిత్యం పోష కాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. గురువారం ఫిరంగిపురం ప్రాజెక్టు పరిధిలోని నుదురుపాడు అంగ న్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసోత్సవాలలో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల తయారి మరియు ప్రభుత్వ పంపిణీ పోషకాహారం వినియోగం పై గర్భిణీలు, బాలింతలకు మరియు బిడ్డ తల్లులకు అవగాహన కల్పించారు. చౌదయ్య, అంగన్వాడీ టీచర్లు సునీత ,సీతా రాఘవ, రాణి, ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

## ఆడ శిశువు రూ.1.90 లక్షలకు విక్రయించిన తండ్రి పోలీసుల ఎంట్రీతో గుట్టు రట్టు

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జీజీహెచ్‌లో భట్టిప్రోలుకు చెందిన మీరాబి అనే మహిళ కొద్ది రోజుల క్రితం శిశువుకు జన్మనిచ్చింది. అయితే ఆ పసికందు పురిట్లోనే మృతి చెందింది. బిడ్డ చనిపోయినప్పటికీ తల్లి మీరాబి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతోంది. అయితే సోమవారం మీరాబి వద్ద మరో ఆడ శిశువు ఉండటాన్ని ఆస్పత్రి సిబ్బంది గమనించారు. ఎక్కడైనా శిశువును దొంగిలించారా? లేదంటే ఎవరివద్దైనా కొనుగోలు చేశారా అనే అనుమానం వీరిలో తలెత్తింది. దీంతో అప్రమత్తమైన జీజీహెచ్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ జయంతి ఉన్నతాధికారుల




ద్వారా ఐసీడీఎస్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఐసీడీఎస్ అధికారులు కొత్తపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బాపట్ల జిల్లా చినగంజాంకు చెందిన లక్ష్మి అనే మహిళ చీరాలలో ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండు వారాల క్రితం ఆమె వైద్యం నిమిత్తం మీరాబి పురుడు పోసుకున్న అదే గుంటూరు ప్రభుత్వా ఆసుపత్రికి వచ్చింది. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందింది. దీంతో తల్లిలేకపోవడంతో పసికందు పాలకోసం అల్లాడిపోసాగింది. ఈ విషయం తెలుసుకున్న మీరాబి స్నేహితురాలు ప్రభావతి మెదడులో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. వెంటనే దాన్ని అమలు చేసింది. చిన్నగంజాంకు వెళ్లి లక్ష్మి భర్త సుబ్రమణ్యంను కలిసింది. అప్పుడే తెలిసింది.. అప్పటికే లక్ష్మికి ఎనిమిది మంది సంతానం ఉన్నట్లు గుర్తించింది. తన స్నేహితురాలి పరిస్థితి గురించి లక్ష్మి భర్త సుభ్రమణ్యంకు చెప్పి.. ఆడ శిశువును విక్రయించేందుకు అతన్ని ఒప్పించింది. అనంతరం అతనికి రూ.1.90 లక్షలు చెల్లించి అతని వద్ద ఉన్న ఆడ శిశువును కొనుగోలు చేసింది. ఆమె శిశువును తీసుకుని ఆస్పత్రికి వచ్చి మీరాబికి అప్పగించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అనధికారికంగా బిడ్డను కొనుగోలు చేయడం నేరంగా పరిగణించిన పోలీసులు మీరాబి నుంచి శిశువును స్వాధీనం చేసుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని శిశు సంక్షేమ వసతి గృహ కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై కొత్తపేట పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేశారు. దాన్ని బాపట్ల జిల్లా చిన్నగంజాం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినట్లు కొత్తపేట పోలీసులు తెలిపారు.

# వరద బాధితులకు చంద్రబాబు సేవలు అభినందనీయం

### కొటి యాభై లక్షల రూపాయలతో.. 10 వేల మందికి ..
### 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధం

**మంగళగిరి మేజర్ న్యూస్:** విజయవాడ వరద ముంపు బాధితులకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు అందించిన సేవలు అభినందనీయం అని అక్షయ పాత్ర సెంట్రల్ రీజియన్, హరేకృష్ణ మూామెంట్, గోకుల క్షేత్రం అధ్యక్షులు వంశీధార దాస అన్నారు. మంగళగిరి ఆత్మకూరు లోని అక్షయపాత్ర ఫౌండేషన్ లో గురువారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీధార దాస మాట్లాడుతూ చంద్రబాబు పిలుపుతో ఎన్నారైలు, అమెరికాకు చెందిన పలువురు దాతలు అక్షయ పాత్ర ద్వార వరద బాధితులకు సాయం అందించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. అమెరికాకు చెందిన దాతలు 1.50 కోట్ల సాయంతో 10 వేల మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందించేందుకు సిద్ధం చేశామని తెలిపారు. ఒక్కొ పెట్టేలో 15 రోజులకు సరిపడా 1500 విలువ చేసే నిత్యావసర సరుకులు ఉంటాయని



విజయవాడ వరద ముంపు బాధితులకు ప్రభుత్వం తరుపున అందిస్తామని వంశీధార దాస తెలిపారు. కార్యక్రమంలో రఘునందన దాస, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి. విద్యార్థుల ప్రతిభకు పురస్కారాలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** నూతన ఆవిష్కరణల దిశగా, నిత్యం పరిశోధనలతో విద్యార్థుల్లో నెలకొన్న పోటీ తత్వంలో, తమ కళాశాల విద్యార్థుల ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించడం కళాశాలకే గర్వకారణమని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఈ నెల 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు ట్యునీషియా దేశంలోని, ట్యునీష్ సైన్స్ సిటీ లో ఐ ఈ ఈ ఈ ఆద్వర్యంలో "ఏసిస్ట్12" (యూత్ ఎండీవోర్స్ ఫర్ సోషల్ ఇన్నోవేషన్ యూసింగ్ సస్టైనబుల్ టెక్నాలజీ) పేరుతో నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ షోలో కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలలో ఐ ఓ టి విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న జి .భరణి విష్ణు, బత్తుల త్రినాధ్, బోయపాటి శ్రీనివాసులు, ఎర్రెద్దుల విన్నూత్న విద్యార్థుల జట్టు రూపొందించిన "కృత్రిమ అవయవ ఆవిష్కరణ" ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి హానరబుల్ మెన్షన్ టైటిల్ అవార్డును దక్కించుకొంది. అదే విధంగా మెకానికల్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న కే.హర్ష తేజ, కే. గోపి వాసవి, యెన్. హరీష్ చౌదరి, కే. రాజా అభిజీత్ విద్యార్థుల బృందం రూపొందించిన "చిల్లీ డిపిడికిల్" అనే నూతన యంత్ర ఆవిష్కరణ అంతర్జాతీయ స్థాయిలో గ్రాండ్ ఫినాలేలో చేరి ప్రశంసా పురస్కారాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అవార్డులను సాధించిన విద్యార్థులను అభినందించి జట్టుకు 10 వేల రూపాయల చొప్పున రెండు జట్ల విద్యార్థులకు 20 వేల రూపాయల ప్రోత్సాహక నగదు పురస్కారాన్ని అందజేశారు. తమ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, పరిశోధనల వైపు ప్రోత్సహిస్తూ నిపుణుల పర్యవేక్షణలో వారికి తగిన శిక్షణను అందించడం జరుగుతుందని, తద్వారా పలుచోట్ల జరిగే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో వారి ప్రతిభను కనబరుస్తూ అవార్డులను దక్కించుకోవడం ఆనందదాయకమని, ఈ పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థుల రవాణా, వసతి, ఇతర సౌకర్యాలకు అవసరమైన పూర్తి ఖర్చు 3 .5 లక్షల రూపాయలను కళాశాల ద్వారానే అందించడం జరిగిందని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీల్లో 34 దేశాల నుండి మొత్తం 583 టీం లు పాల్గొని వారి ప్రతిభను కనబరచగా అందులో గ్రాండ్ ఫైనల్ కు 5 దేశాల నుండి 37 జట్లు చేరాయని చెప్పారు. అందులో తమ కళాశాల విద్యార్థుల జట్టుకు తృతీయ స్థానంలో అవార్డును మరియు పురస్కార పత్రాలను ఐ ఈ ఈ ఈ ట్యునీషియా సెషన్ చైర్మన్ హబీబ్ కమౌన్, ఐ ఈ ఈ ఈ ఏసిస్ట్ 12 - 2024 జనరల్ చైర్మన్ రామలత మరిముత్తు, మేకర్ ఫెయిర్ ట్రాక్ చైర్మన్ ఎమ్ అరుణ్ చేతుల మీదుగా అందుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల మెకానికల్ విభాగాధిపతి డా: డి.వి.వి. కృష్ణ ప్రసాద్, ఐ ఓ టి విభాగాధిపతి డా:యెన్. నాగ మల్లేశ్వర రావు, డేటా సైన్స్ విభాగాధిపతి డా: ఎమ్.వి.పి చంద్రశేఖర్, క్లబ్ ఇన్ఫోఫోర్జ్ కన్వీనర్ డా: కె. కార్తీక పవన్, మెంటార్స్ డా: సజ్జా రాధికా, స్నేహ. హెచ్ దోరియా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు రూ.1077.76 లక్షల ఆర్ధిక సాయం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

సమాచార పౌర సంబంధాల శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, చేనేత జౌళి శాఖ, రహదారులు, భవనాలు శాఖ, జాతీయ రహదారులు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల, వైద్యారోగ్య శాఖలు వరద ముంపు వలన జరిగిన నష్టాలు, రెస్క్యూ, పునరావాస సహాయక చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు వరద ముంపు వలన నీట మునిగిన పొలాలు, ధ్వంసమైన రహదారులు, రక్షిత మంచినీటి పథకాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థ, పశు వులకు జరిగిన నష్టం, బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు, సహాయక చర్యలు తదితర అంశాలను ఛాయా చిత్రాల ప్రదర్శనతో వరద నష్ట తీవ్రతను కేంద్ర అధికారుల బృందానికి వివరించారు. తొలుత కలెక్టరేట్ లోని మిని శంకరన్ హాలులో ఐఎంసీటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో వరద ముంపుపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పవర్ పాయింట్ ద్వారా అధిక వర్షపాతం, ఎగువ నుంచి కృష్ణా నదికి భారీ మొత్తంలో వరద నీరు రావడంతో నదీ తీరంలోని లంక గ్రామాలకు నీరు చేరడం జరిగిందన్నారు. భారీ వర్షం, వరద ముంపు వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు, మత్స్య , చేనేత రంగానికి అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని, ముంపుకు గురయ్యి పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో గృహాలు, రహదారులు, చిరు వ్యాపారుల వస్తువులు దెబ్బతిన్నాయన్నారు. వరద ముంపులో పంటలు ఆరు రోజుల వరకు పూర్తిగా మునిగిపోయాయని, లంక గ్రామాలతో పాటు, పట్టణాల్లోని ముంపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి పది అడుగుల నుంచి ఆరు అడుగుల వరకు నీరు చేరి రెండు నుంచి నాలుగు రోజుల వరకు నిల్వ ఉందన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని వారిని హెలికాప్టర్లు, పడవలు, ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించామని, పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి వసతి కల్పించామన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించటం జరిగిందని, వరద ప్రభావం తగ్గిన తరువాత ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించామని, బాధితులకు ఉచితంగా నిత్యావసర సరుకుల కిట్ లు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో ఆగష్టు 30,31 తేదీలలో భారీగా వర్షం కురిసిందని, 24 గంటల వ్యవధిలో సుమారు 220.3 ఎంఎం వర్షం కురిసిందని, దీనితో పాటు కృష్ణా నదికి గతంలో ఎప్పుడు లేని విధంగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందన్నారు. దీనితో 11 మండలాల్లోని 25 గ్రామాలు, 4 పట్టణాల్లోని 38 వార్డులు వరద ముంపుకు గురయ్యాయన్నారు. కృష్ణా నదికి సమీపంలోని తుళ్ళూరు, మంగళగిరి, కొల్లిపర మండలాల్లోని గ్రామాలు పూర్తిగా నీరు చేరటంతో పాటు, పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరదల వలన ఏడుగురు చనిపోయారని, ముంపు ప్రాంతాల నుంచి 3091 మందిని రెస్క్యూ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 43 పునరావకేంద్రాలను రెండు నుంచి ఆరు రోజుల వరకు నిర్వహించటం జరిగిందని, ప్రతిరోజు 7365 మందికి ఆహారం అందించామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 11863 కుటుంబాలకు నష్టం జరిగిందని, పూర్తిగా 21 పక్కా, 13 కచ్చా ఇళ్ళకు, పాక్షికంగా 77 పక్కా, 453 కచ్చా, 287 పూరి గుడిసెలకు, 115 పశువుల పాకలకు నష్టం జరిగిందన్నారు. ప్రాధమిక అంచనాల ప్రకారం జిల్లాలో వరద ముంపు వలన వ్యవసాయ పంటలు 29882 హెక్టార్లలో వరి, 2430 హెక్టార్లలో ప్రత్తి, 688.6 హెక్టార్లలో మినుము, ఇతర పంటలు మొత్తం కలిపి 33210.6 హెక్టార్లలోని పంటలు నీట మునగటంతో 49961 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. వరద నీటిలో నాలుగు నుంచి ఎనిమిది రోజులు కాటన్ నీటమునగటం వలన పంటలకు పూర్తి నష్టం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారన్నారు. ఉద్యానశాఖ కు సంబంధించి అరటి, కురగాయలు, పసుపు, మిరప, బొప్పాయి, కంద తదితర పంటలు 4058.86 హెక్టార్లు నీట మునిగాయని, 6030 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. పాలిచ్చే పశువులతో పాటు, మేకలు, గొర్రెలు, కోళ్ళు చనిపోవటం వలన రూ. 142 లక్షల నష్టం జరిగిందన్నారు. మత్స్యశాఖకు సంబంధించి వలలు పాడైపోయి రూ. 9.50 లక్షల వరకు నష్టం జరిగిందన్నారు. చేనేత కు సంబంధించి మంగళగిరిలో వరద నీటిలో గుంట మగ్గాలు మునిగిపోవటం వలన మగ్గాలు పూర్తిగా పాడైపోవటంతో పాటు మెటీరియల్ కు నష్టం జరిగిందన్నారు. యాన్, మగ్గాలు, ఇతర మెటీరియల్ కు సంబంధించి రూ.59.37 లక్షల నష్టం జరిగిందన్నారు. మౌలిక సౌకర్యాలకు సంబంధించి గుంటూరు ఛానల్ తో పాటు ఉన్న ఇతర మైనర్, కె డబ్ల్యు డీ కెనాల్స్ డ్రైన్స్ లో సామర్ధ్యానికి మించి వరద నీరు ప్రవహించటం వలన 237 ప్రాంతాలలో గండ్లు పడటంతోపాటు, షెట్టర్లు మరమ్మత్తులకు గురి అయ్యాయని తాత్కాలిక మరమ్మత్తులకు రూ. 1272.84 లక్షలు, శాశ్వత మరమ్మత్తులకు రూ.4216.50 లక్షలు ఆర్ధిక సహాయం అవసరమని తెలిపారు.

## గణనాధుని ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నీటి దినపత్రిక సూర్య బ్యూరో :** గురువారం గుంటూరు తూర్పు నియోజక వర్గంలో వినాయక చవితి 6వ రోజు గురువారం పలుచోట్ల వినాయక చవితి మండపాల్లో జరిగిన అన్నదానం, ప్రత్యేక పూజలలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నం వండించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గత పది రోజులు క్రితం కురిసిన భారీ వర్షాలకు నీటమునీగి అల్లాడిపోయిన విజయవాడ ప్రజల కష్టాలు తొలగిపోయి వారి జీవితాల్లో మళ్లీ సంతోషాలను వెదజల్లాలని ఆ దేవుని ప్రార్ధించానన్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను వినియోగించుకొని సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ కష్టపడే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ విగ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు అందించాలని ఆ భగవంతున్ని ప్రార్ధిద్దామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, చిస్టీ,గోళ్ళ ప్రభాకర్,బట్టా రాజా,సలీం,చౌదరి శీనుతదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ బియ్యం కొనలేం...!!

(మొదటిపేజీ తరువాయి)

కిలో రూ.52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. మూడు నెలలుగా ఇదేవిధంగా ఉందని చెప్పారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది. అక్కడి వ్యాపారులు వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతులు సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది. దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**పాత బియ్యం పేరుతో మోసం**

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ.5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## విశ్వసాయి జూనియర్ కళాశాలను సందర్శించిన జీవి లీలావతి



**వినుకొండ మేజర్ న్యూస్ :** విశ్వ సాయి జూనియర్ కళాశాలలో జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలను సందర్శించి విద్యార్థులకు చదువు జీవన విధానం అనే అంశంపై చక్కటి ఉపన్యాసాన్ని అందించిన శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి తన జీవితంలో స్వానుభవంతో నేర్చుకున్న జీవన సత్యాలను విద్యార్థులకు బోధించడం జరిగింది కార్యక్రమానికి ప్రముఖ సమాజ సేవకులు పివి సురేష్ బాబు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ ప్రముఖ ఆడిటర్ బ్రాహ్మణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మంత్రిరాజు సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త పువ్వాడ కృష్ణ విచ్చేయగా కార్యక్రమానికి అధ్యక్షులుగా బీఈడీ కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ ప్రిన్సిపాల్ శ్రీమతి యడవల్లి శ్రీవల్లి పావనీలు మరియు ఇతర అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లీలావతిని కళాశాల తరపున సత్కరించడం జరిగింది.

## పోషకాహార మాసోత్సవాలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో ఏ కొత్తపాలెం గ్రామంలో కొత్తపాలెం సెక్టర్ లోని బీసీ సెంటర్ నందు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వినుకొండ సిడిపిఒ ఎం అనురాధ ఆధ్వర్యంలో మాసో త్సవాలలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి శేషకుమారి హెచ్ ఎం జె సారథి ఎం ఎస్ కె కనిష్క అధ్యక్షత వహించారు వారు మాట్లాడుతూ తల్లులకు బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తినాలి అని పండ్లు ఆకుకూరలు కూరగాయలు మునగాకు ఎక్కువగా తీసుకోవాలని మునగాకు వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి శేషకుమారి ఎం సారథి మరియు అంగన్వాడి కార్యకర్తలు సుజాత కే మంగమ్మా బి సుశీల పి మరియమ్మ సుజాత సిహెచ్ సుబ్బారత్నం పాల్గొన్నారు.


## ఘనంగా గణనాథుని నిమజ్జనం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** కనుల పండుగ గణనాథుడు ఊరేగింపు మహోత్సవాలు గురువారం మండలంలోని అయినవోలు గ్రామంలో బీసీ కాలనీ నందు ఘనంగా గణనాధుని నిమజ్జనం చేశారు. బీసీ కాలనీలోయువత గ్రామ పెద్దలు కోలాహలంగా గణనాథుడి నిమజ్జనం మహోత్సవాల నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిప్పుతూ తప్పు భావిద్యాలతో గ్రామ ప్రజల న్న త్యాలతో గణనాథుడిని సాగనంపారు. గ్రామాల్లో ఊరేగింపు మహోత్సవం సందర్భంగా గణనాథుని పూలు టెంకాయలు హారతులు భక్తులు సమర్పించారు. ఈ సందర్భంగా యువత రకరకాల రంగులతో ఒకరి మీద ఒకరు వేసుకుంటూ కేరింతలు ఆనందలతో ప్రజలందరూ కలిసి సంతోషంతో నిమజ్జన కార్యక్రమం చేశారు. గణనాథుని చేతిలో లడ్డు గ్రామానికి చెందిన వేముల చిన్న గోవిందయ్యరూ.33000 లకు దక్కించుకున్నారు.

# నేరాలను ప్రోత్సహించిన జగన్‌రెడ్డిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలి

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- విజయవాడ వరద బాధితుల సహాయార్థం శివశక్తి అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీ రూ.50 లక్షల విరాళం
- సచివాలయంలో సీఎం చంద్రబాబుకు రూ.50 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే జీవీ దంపతులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భారీ కుట్రలు, నేరాల కుట్రలకు కేరాఫ్ అడ్రెస్‌గా నిలుస్తోన్న మాజీముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై కేసులు పెట్టి అరెస్టు చేయాల్సిన అవసరం ఉందని తెలుగు దేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కడుపుమండిన వాళ్లే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేశారంటూ నిందితులను వెనకేసుకుని వస్తోన్న జగనే ఆ కేసు లో అసలు సూత్రధారి అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇంత బాధ్య తారాహిత్యంగా, ఇంత క్రిమినల్ మైండ్‌తో ఉంటాడని ఎవరూ ఊహించరన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం భారీ విరాళం అందించారు. శివశక్తి అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీ ద్వారా సీఎం సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి రూ.50 లక్షల చెక్కును అందజేశారు. తన సతీమణి, శివశక్తి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ ఎన్.ఎస్.రావు, మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి చంద్రబాబుకు చెక్కును అందించారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చి విరాళం ఇచ్చిన జీవీ ఆంజనేయులు దంపతులను, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మన్ నందిగం శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ముఖ్యమంత్రి సహాయ నిధికి శివశక్తి అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీ ద్వారా ఛైర్మన్ నందిగం శ్రీనివాసరావుతో కలసి రూ.50 లక్షల విరాళాన్ని సీఎం చంద్రబాబుకు అందజేశారన్నారు. ఎన్.ఎస్. రావుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా నన్నారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు సీఎం చంద్రబాబు, లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఇదే సందర్భంగా అధికారం పోయిన దగ్గర్నుంచి ప్రజలపై కక్ష కట్టిన మాజీ సీఎం జగన్ రెడ్డి కొంతకాలంగా నేరాలను, ఘోరాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు బోసిడీకే అన్నందుకే తమవారు దాడి చేశారని జగన్ అంటున్నారని, సీఎంగా చేసిన వ్యక్తి ఇలాంటి నేరాలను ప్రోత్సహిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఈ విధమైన నందిగం సురేష్ లాంటి వ్యక్తులను, దాడులను ప్రోత్సహించడం చాలా దుర్మార్గమని ధ్వజమెత్తారు. బోసిడీకే అన్నందుకే మా వాళ్లు దాడి చేశారని నేరాన్ని జగన్‌రెడ్డే ఒప్పుకుంటున్నారని అన్నారు. నేరాలను ప్రోత్సహించిన జగన్‌రెడ్డిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జగన్‌రెడ్డి చేసిన అరాచకాలకు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినందుకు, రాజ్యాంగ విలువలను నట్టేట ముంచేసినందుకు జగన్‌రెడ్డిని సంఘ విద్రోహ శక్తిగా, లక్షల కోట్ల అవినీతితో రాష్ట్రాన్ని దోచుకున్నందుకు సంఘ విద్రోహ శక్తిగా సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మద్యంలో గానీ గనుల్లో గానీ ఇసుకలో గానీ దోచుకున్న లక్షల కోట్లను ప్రజలకు చెందేలా చేస్తే ఇలాంటి వారికి సరైన గుణపాఠం నేర్పినట్లు అవుతుందన్నారు జీవీ. అసలు బుడమేరు వాగు పొంగి విజయవాడ మునిగిందంటే కారణం నరరూప రాక్షసుడు జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి పాలనలో యథేచ్ఛగా కాల్వలు, వాగుల కట్టలను చిన్నాభిన్నం చేశారని, కట్టలపై మట్టిని అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు వాగు కట్ట తెగడానికి జగన్‌రెడ్డి పాలనే కారణమని పేర్కొన్నారు. దీనికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ పాపం జగన్‌రెడ్డిది కాదా అని ప్రశ్నించారు. మాట్లాడే హక్కు జగన్‌రెడ్డికి ఉందా అని ఆయన అన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఎం.అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని చింతలచెరువు సెక్టార్ లోని లింగముక్కపల్లె గ్రామంలో గురువారం అంగన్వాడి సెంటర్ వద్ద పోషకాహారం మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ ఎం.నాగరాజ కుమారి అధ్యక్షత వహించారు. గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులచే మొక్కలు నాటించారు. సూపర్వైజర్ నాగరాజుకుమారి మాట్లాడుతూ పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు ఎదిగే పిల్లలకు ప్రభుత్వము పౌష్టికాహారాన్ని అందజేస్తుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దీనివల్ల పిల్లలు మహిళలు రక్తహీనత లోపల నివారించవచ్చు అని అన్నారు. పుట్టిన పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యము అని తెలియజేశారు. అలాగే మంచి ఆకుకూరలను కూడా బాగా తినాలని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం సూపర్వైజర్ ఎం.నాగ రాజకుమారి, అంగనవాడి టీచర్స్ బి. ఈశ్వరమ్మ, పి. అచ్చమ్మ , ఆయాలు,పిల్లల తల్లులు, గర్భిణీ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు జ్వరమొచ్చింది.. ఏ ఇల్లు చూసినా జ్వరపీడితులే

- టెస్టుల పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న ప్రైవేటు హాస్పటల్, ల్యాబ్స్
- గ్రామాల్లో కనపడని ప్రభుత్వ వైద్య క్యాంపులు
- ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారని వైనం



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసిన జ్వర పీడితులు అధికంగా కనిపిస్తున్నారు. సీజనల్ వ్యాధుల ద్వారా ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించకపోవడం ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంట్లో ప్రజలు జ్వరాలతో పీడించబడుతున్నారని నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఏఎన్ఎం లు ,ఆశా కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి మురుగు నిల్వలు లేకుండా అవగాహన కల్పించి జ్వరాలకు కారణమయ్యే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చేపట్టే అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య క్యాంపులు మచ్చుకైన కానరావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారని చందాన అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇళ్లల్లో సేకరించిన చెత్తాచెదారం పారిశుధ్య కార్మికుల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించకుండా ప్రధాన రహదారుల వెంబడి వేయడంతో దోమల వ్యాప్తి చెంది నీరు కలుషితమై వివిధ కారణాలవల్ల గ్రామాల్లో విష జ్వరాలు మలేరియా జ్వరాలు డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయని నియోజకవర్గం ప్రజలు వాపోతున్నారు. ఈ సీజన్ ను అదునుగా తీసుకున్న ప్రైవేటు హాస్పిటల్లో వచ్చిన పేషంట్లను జలగల్లా రోగుల వద్ద నుండి డబ్బులు పిండేస్తూ ఇష్టారాజ్యంగా టెస్టుల పేరుతో ల్యాబ్ లకు పంపించి దోచుకుంటున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని లైసెన్సులు రెన్యూవల్ కానీ ల్యాబ్‌పై డిఎంహెచ్ఓ,డిసిహెచ్ఎస్ విజిలెన్స్ అధికారులు దాడులు చేయకపోవడంతో ఇష్టారాజ్యంగా వైద్యం వ్యాపారంగా మారుతుందని నిపుణులు తెలుపుతున్నారు. వైద్యో నారాయణ అన్న సూక్తిని మరచి ప్రాణాలను రక్షించుకునేందుకు ఆర్ఎంపీలను అనుమతులేని ఆసుపత్రులను ప్రజలు ఆశ్రయించి తమ కష్టార్జితాన్ని దావఖానాల పాలు చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేసే ఆరోగ్య సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడి ప్రేమ ఆప్యాయతలు చూపిస్తూ మానవత్వంతో రోగికి సరైన చికిత్స అందించాలని ప్రజల కోరుతున్నారు. ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి జ్వరం పీడితులకు రక్త పరీక్ష నమూనాలు ఉచితంగా చేయించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా నియోజకవర్గాన్ని చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు. పంచాయతీ అధికారులు వైద్య సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి గుర్తించి సకాలంలో వైద్య సదుపాయాలు సౌకర్యాలు కల్పించు ప్రజలను కాపాడాలని వారు కోరారు.

# అశ్రునయనాల మధ్య ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాతృమూర్తి అంత్యక్రియలు

## నారాయణమ్మ పార్థివదేహానికి ప్రజాప్రతినిధులు, అధికారుల ఘనగా నివాళులు





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ అంత్యక్రియలు గురువారం ఉద్విగ్న వాతావరణంలో ముగిశాయి. అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర నిర్వహించారు. చిలకలూరిపేటలోని ఎమ్మెల్యే నివాసం నుండి గణపవరం ఎల్.సి.టి. కంపెనీ వరకు అంతిమయాత్ర సాగింది. నారాయణమ్మకు కడసారి వీడ్కోలు పలికేందుకు తెలుగుదేశం పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు తరలివచ్చారు. తల్లి మృతదేహానికి చివరి స్నానం చేయించే సందర్భంలో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కన్నీటిపర్యంత మయ్యారు. అనంతరం దారిపొడవునా ఆమె భౌతికకాయంపై పుష్పాలుంచి నివాళులర్పించారు. ఎల్.సి.టి. కంపెనీ ప్రాంగణంలో కుమారుడు ప్రత్తిపాటి పుల్లారావు దహన సంస్కారాలు చేశారు. అంతిమయాత్రతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నారాయణమ్మ పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీకి చెందిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు ఘన నివాళులు అర్పించారు. భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట, గురజాల, పెదకూరపాడు, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, నజీర్, గళ్లా మాధవి, ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, గొట్టిపాటి భరత్, మల్లెల రాజేష్ నాయుడు, జనసేన నాయకులు తోట రాజా రమేష్, పుర ప్రముఖులు నివాళులర్పించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, భాష్యం విద్యా సంస్థల అధినేత రామకృష్ణ, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీఏఎస్ రామకృష్ణ, తదితరులు నారాయణమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు తదితరులు ప్రత్తిపాటి పుల్లారావును పరామర్శించి సంఘీభావం తెలిపారు.





## ఏచూరి మరణంతో వామపక్షాలు పెద్దదిక్కుని కోల్పోయాయి : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్:** కమ్యూనిస్టు దిగ్గజం, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంతో భారత వామపక్షాలు పెద్దదిక్కుని కోల్పోయాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన మాట్లాడుతూ జాతీయ రాజకీయాలకు ఏచూరి మరణం తీరంలోని బాధను వ్యక్తం చేశారు. విద్యార్థి రాజకీయాలతో మొదలుపెట్టి భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన పోరాటాలు, అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు జీవీ. అనారోగ్యంతో చికిత్స పొందుతూ దిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసిన సీతారాం ఏచూరికి ఈ మేరకు గురువారం సంతాపం ప్రకటించారు ఎమ్మెల్యే జీవీ. ఆయన లాంటి వ్యక్తి రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని ఏచూరి సేవలను స్మరించుకున్నారు. రాజకీయాల్లో ఓనమాలు దిద్దిన పార్టీలోనే తుదిశ్వాస వరకు కొనసాగిన సీతారాం ఏచూరి రాజకీయాల్లో ఎంతోమందికి ఆదర్శమన్నారు.

## ఆధునిక భారతజాతీయ రాజకీయాల్లో అజాతశత్రువు ఏచూరి

### సీతారాం ఏచూరి మృతికి ప్రత్తిపాటి పుల్లారావు సంతాపం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆధునిక భారతదేశ జాతీయ రాజకీయాల్లోనే అజాతశత్రువు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని, అలాంటి వ్యక్తి మరణం దేశానికే శరాఘాతమన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అందరు బావుండాలని, అందర్ని కలుపుకుని పోవాలనే ఆలోచనలతో వామపక్ష ఉద్యమాల్లో ఆయనో కొత్తపంథాను తీసుకుని వచ్చారన్నారు. సైద్ధాంతిక విబేధాలున్న వారితోనూ ప్రజల అవసరాల కోసం కలసి బలమైన పోరాటాలు నిర్మించారని, వాటిని విపక్షాల ఐక్యతకు పునాదులుగా చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తి దిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ మేరకు గురువారం ఒక సంతాపసందేశాన్ని విడుదల చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఇలాంటి వ్యక్తులు భౌతికంగా మన నుంచి దూరమైనా, వారి పోరాటాలు, సాధించిన విజయాలు, ఆచరించిన సిద్ధాంతాలు, పాటించిన విలువల రూపంలో ఎప్పటికీ మనమధ్యనే ఉంటారని కొనియాడారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నా అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక డయల్ యువర్ ఎమ్మెల్యే



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గారపాడు గ్రామంలో గురువారం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మక్కెన సాగర ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను సీనియర్ తెదేపా నాయకులు పెనుముచ్చు రామారావు, కూటమి పార్టీ కార్యకర్తల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ పాలనలో వైవిధ్యం, అవినీతి రహిత పరిపాలన ధ్యేయంగా పెదకూరపాడు ప్రగతికి అవిరళ కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యంగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ నిరంతరం పనిచేస్తున్నారని పాలనలో నూతన వరవడికి శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే తీసుకొచ్చిన డయల్ యువర్ ఎమ్మెల్యే ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. గ్రామంలో ప్రధాన వీధులు, గృహస్తుల ఇళ్ల వద్ద డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ నెంబర్లతో కూడిన సమాచారాన్ని అంటించారు. కావున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీతయ్య నగర్‌లో భారీ అన్నదానం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీతయ్య నగర్ రెండో లైను నందు వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 13 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారం ఆరో రోజు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు వినాయక విగ్రహ ప్రధాన అర్చకులు హనుమంతు శాస్త్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంద్రపల్లి ఆది రాములు ప్రముఖ లాయరు మన్నేపల్లి రమేష్ సహచర మిత్రుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రెండవ వార్డ్ నాయకులు ఎంద్రపల్లి ఆదిరాములు వల్లెపు మురళీకృష్ణ వినుకొండ కాశీరామారావు ముప్పాళ్ళ నాగేశ్వరరావు బత్తుల నాగ బ్రహ్మం బట్టగిరి లక్ష్మణ్ అంతు వీరప్రసాద్ ఏకో నారాయణ చెరుకూరి వెంకటేశ్వర్లు మీరు మాట్లాడుతూ ఏడవ రోజు విగ్రహం ఊరేగింపు నిర్వహించి నిమర్జనం నిర్వహిస్తున్నట్టు కమిటీ వారు తెలిపారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలో బుధవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో ఉన్న శిలాఫలకాలను ధ్వంసం చేసారన్నా నెపం తో ఒక వర్గం వారు వినాయకుని నిమజ్జనం కొరకు ఊరేగింపుగా వెళు తుండగా వారిపై వేరొక వర్గం వారు సీసాలు,రాళ్లు,కర్రలతో పధకం ప్రకారం దాడి చేశారు.దాడిలో ఇరు వర్గాలకు సంబంధించి సుమారు పదిమందికి గాయం అయినట్లు తెలిపారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ ప్రభాకర్ రావు,ఎస్సై ఉమామహేశ్వరరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న : సిస్టర్ వేలంగిణి జ్యోతి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దకూరపాడు సెయింట్ ఆన్స్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వేలంగిణి జ్యోతి పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు లోని సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలను వారికి అందజేయనున్నట్లు సిస్టర్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని అనుసరించి ఆపదలో ఉన్నటువంటి విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి మా వంతు ప్రయత్నం గా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు వాళ్ళ తల్లిదండ్రులు శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో 50 వేల రూపాయల విలువచేసే సామాగ్రిని వారికి అందజేయడానికి సేకరించటం జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిన్నతనం నుండే ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి, సమాజ సేవను అలవర్చడానికి ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యాబోధనలో భాగమే అని, ఇది మంచి సమాజ స్థాపన ఏర్పడటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ శ్రీనివాసరెడ్డి..



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి, యన్ శ్రీనివాసరెడ్డి, తనిఖీ చేయటం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎవరైనా ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. అలాగే రైతులకు ఎరువు లు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు.

## దూరవిద్య పదవ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య ద్వారా 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్ లో భాగం గా గురువారం మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఈ ఓ కే లక్ష్మి మాట్లాడుతూ 10 వ తరగతి లో చేరటానికి 14 సంవత్సరములు నిండి ఉండాలని, ఇంటర్ లో చేరటానికి 10 వ తరగతి లో పాసై ఉండటం తో పాటు 15 సంవత్సరం లు నిండి ఉండాలని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 రత్న కళ మాట్లాడుతూ మీ పాఠశాలలో చైల్డ్ ఇన్ఫో డ్రాప్ బాక్స్ లో ఉన్నవారు, చదువు మధ్యలో ఆపి వేసిన వారు,అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లను గుర్తించి ఈ అడ్మిషన్లు చేసుకోవాలి అని తెలియ జేశారు. అర్హత గల అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 లోపు అడ్మిషన్లు పొందవచ్చు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఏఐ కోఆర్డినేటర్ ఉప్పలపాటి వేంకటేశ్వర రావు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది మరియు ఎం ఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** అమరావతి మండల పరిధిలోని నరుకులపాడు సమీపంలోని వాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్నారా లేకుంటే ఎవరైనా హత్య చేసి పడేశారా అని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. విషయం అమరావతి పోలీసులకు తెలియజేసినట్టు స్థానికులు తెలిపారు. అమరావతి సీఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో నరుకుల్లపాడు గ్రామం వెళ్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కొత్తపాలెంలో ఫాగింగ్



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు గ్రామంలో దోమల ప్రబలకుండా కొత్తపాలెం గ్రామ సర్పంచ్ యామిని ంా వ ా ంా వ ్ర ఆధ్వర్యంలో గ్రామంలో ఫాగింగ్ నిర్వహించారు దోమ కాటు వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమతెరలు వాడుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ రామారావు సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం నియోజవర్గ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరం వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. అంతేగాక మొదటిసారిగా నియోజకవర్గంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి తద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్న అన్నారు. రాష్ట్రంలోనే పెదకూరపాడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి



ఇద్దరు చొప్పున ప్రతినిధులను ఏర్పాటు చేసి వారి నెంబర్లను ప్రకటించడం జరిగిందని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో రాఘవేంద్ర ట్రస్ట్ సేవలు అభినందనీయం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో నరసరావుపేటకు చెందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య అభినందించారు. గురువారం నిత్యావసర సరుకులు,బట్టలు,ఇతర సామాగ్రితో రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

### డాక్టర్ చదలవాడ ఆదిత్య

విజయవాడకు పంపుతున్న వాహనాన్ని డాక్టర్ ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా డా??చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వారం పది రోజులుగా విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రాత్రింబవళ్ళు ఎంతో కష్టపడ్డారని తెలిపారు. ప్రత్యేకంగా ఒక డివిజన్ను దత్తత తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్ళి బాధితులకు భరోసాను ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవతో నిత్యావసర సరుకులు, బియ్యం డాల్ మిల్లర్స్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా పెద్ద ఎత్తున విజయవాడ బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అందించారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాఘవేంద్ర ట్రస్ట్ నిర్వాహకులు,ట్రస్ట్ సభ్యులు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని,వారికి తమవంతు సహకారం ఉంటుందని డాక్టర్ చదలవాడ ఆదిత్య అన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకురావాలి : సీపీఐ



**చిలకలూరిపేట. మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. గురువారం వరద బాధితుల కోసం సీపీఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలసి విరాళాల సేకరణ కోసం పట్టణంలోని పలు వీధుల్లో తిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో వరదలకు భారీ ఆస్తి నష్టం వాటిల్లిందని, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారికి మానవత్వంలో ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. వరద తగ్గిందన్న ఊరటతో ఉన్న బాధితులకు ఆర్థిక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని, వంటసామాగ్రి పూర్తిగా ధ్వంసమవడంతోపాటు పొయ్యి కూడా వెలిగించే పరిస్థితిలేదన్నారు. ఇంకా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సరఫరా చేసే ఆహారంపైనే ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితిల్లో ప్రతి ఒక్కరు స్వచ్ఛంధంగా ఆపన్న హస్తం అందించి మానవత్వం చాటుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు శివలీల, లలితకుమారి, నాయకులు లక్ష్యాధికారి, మూసాబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు వెంకటేశ్వర్లు, సురభిరాజు, బి నాసర్, బి భగత్‌సింగ్, సుబ్బాయమ్మ, టి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వ నిత్యావసర సరుకులు పంపిణీ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అమరావతి మండల పరిధిలోని పెదమద్దూరు గ్రామంలో భారీ వర్షాలు, భారీ వరదలు కారణంగా గ్రామంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులను ప్రభుత్వం పంపించింది. ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు అధికారులు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొదిలి శ్రీనివాసరావు తో కలిసి అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూ ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ పేద ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, చెక్కెర లీటర్ పామాయిల్ రెండు కిలోల చొప్పున బంగాళాదుంపలు ఉల్లిపాయల ప్యాకేజీ కిట్టును అందజేయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ వరదల సమయంలో గ్రామానికి వచ్చి పూర్తి భరోసాన్ని, ధైర్యాన్ని నింపారు అన్నారు కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొదిలి శ్రీనివాసరావు, మాజీ అమరావతి పెద్ద మద్దూరు సాగునీటి సంఘం అధ్యక్షులు పొదిలి మదన్ మోహన్ (బుజ్జి) గ్రామపంచాయతీ సభ్యులు బుడ్డి హరిబాబు, బూత్ కన్వీనర్లు అనిల్ కుమార్, పొదిలి నరసింహారావు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొదిలి సాంబశివరావు, జాస్తి అప్పయ్య, జాస్తి అమరలింగేశ్వరరావు, బుడ్డి శ్రీనివాసరావు, పత్తిపాటి బాబి, గ్రామ పార్టీ నాయకులు అత్తోట జార్జి, నాయకులు పాల్గొన్నారు.

APPSC, TGPSC
పోటీపరీక్షల ప్రత్యేకం

# ఇంతకీ ఉద్యోగం వస్తుందా..? రాదా..? చదవాలా?వద్దా..?

**మనిషికి ఇరవై సంవత్సరాలు వచ్చేటప్పటికి బాధించేది వయసుకాదు, దానికి మించి ఉపాధి వెదుక్కోవడం. ఈ వెదుక్కొనే దశలో ప్రతివారి దృష్టిలో చులకన కావడం, ప్రాణాన్ని చిక్కబట్టుకొని భయం భయంగా బతకడం. కానీ నేడు రకరకాల రంగాల్లో గొప్ప ఘనతను సాధించిన వారెవరైనా లేదా ఒక గొప్ప గవర్నమెంట్ జాబ్‌ను సాధించిన ఆఫీసర్ అయినా తన ఇరవై ఏళ్ళ వయసులో ఇలాంటి హాహాకారాలు అనుభవించి, ఆ దశను దాటి వచ్చిన వారే.**

యువతగా ఉన్నపుడు చాలా త్వరగా జీవితంలో సెటిల్ అయితే ఒకరకంగా అదృష్టమే అని చెప్పాలి. ఇలాంటి అవకాశం చాలా కొద్దిమంది యువతకే వస్తుంది. అలా వచ్చిన వారు ఒక వందమంది అనుకుంటే అందులో ఎనిమిది మంది కష్టం చేసి జాబ్ సాధిస్తే ఓ ఇద్దరు మాత్రం అదృష్టం కొద్దీ ఉద్యోగస్తులవుతారు. మిగిలిన తొంభైమంది అనేక రకాల బాధలు అనుభవించి, ఒకటికి రెండుసార్లు పరీక్షలు రాసీ రాసీ, వీరిలో అందరూ కాదు, కొందరు వారు చేసే ప్రయత్నాలు బట్టి జాబులు సాధించి తీరుతారు. జీవితంలో సెటిల్ అవుతారు.

ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసేవారిలో వందకి వందమంది దిగువమధ్య తరగతి వర్గం నుండి మరియు పేద వర్గాల నుండి ఉంటారు. చిన్నప్పటి నుండి అనేక సినిమా కష్టాలు అనుభవంచి, ఆ కష్టాలు తట్టుకోలేక వాటినుండి బయటపడాలని పోటీపరీక్షలు రాయడానికి సిద్ధమయిపోతారు. ఈ సిద్ధం అయ్యే దశలో వీరిని చెడగొట్టడానికి అనేకమంది మనుషులు అనేక రకాలయిన నెగిటివ్ కామెంట్‌లతో భయ పెట్టేస్తారు. ఈ దెబ్బకి చాలా మంది పూర్వ కష్టాలలోనే ఉండిపోతారు. పోటీపరీక్షలు రాయరు. చివరికి ఎక్కడో చోట చిన్న ప్రయివేట్ జాబ్ చూసుకొని జాయిన్ అయి శ్రమ దోపిడీకి గురి అవుతారు. యూత్‌లో ఇలాంటి వారే ఎక్కువ. కానీ దీనికి భిన్నంగా ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా, ఎవరేమన్నా, సమాజం సూదులు గుచ్చినా తేలికగా తీసుకొనే మనస్తత్వం కలిగినవారు ఖచ్చితంగా గవర్నమెంట్ జాబ్ సాధించి తీరుతారు. గవర్నమెంట్ జాబ్ సాధనకు ఇలాంటి గట్స్ ఉన్నవారే కావాలి. రేపు జాబ్ ద్వారా పదిమందికి సేవ చేసేది ఇలాంటి వారే.

పోటీ పరీక్షల మొత్తం ప్రిపరేషన్ జర్నీలో అభ్యర్థి తనతో తాను ఒక నిశ్శబ్ద యుద్ధమే చేయాలి. ఆ యుద్ధం తనతో తానే కాకుండా చుట్టుపక్కల వారితో కూడా చేయాల్సి ఉంటుంది. కావలసిన వారితోనూ నిశ్శబ్ద యుద్ధం చేయవలసిందే. ఒకపక్క ఇలాంటి యుద్ధం చేస్తూనే పోటీ పరీక్షలకి సిద్ధం కావాలి. ఇప్పటివరకు గవర్నమెంట్ జాబ్ సాధించిన వారందరూ, సాధించబోతున్నవారు అందరునూ నిశ్శబ్ద యుద్ధం చేసిన, చేస్తున్న వారే. ఉదాహరణకు తెలంగాణ, ఎ.పి., ఉద్యోగార్థులు ఇప్పుడు చేస్తున్నది ఇదే. విచిత్రం ఏంటంటే వీరందరూ నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది తమతో తామే కాదు, సొసైటీతోనే కాదు, ప్రభుత్వంతో చేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వానికి, నిరుద్యోగ యువతకు శృతి కుదరటం లేదు. ఎన్నికలకి ముందు ఎన్నో వరాలు ప్రకటించే ప్రభుత్వాలు ఆ వరాల మాయలో నిరుద్యోగ యువత నుండి ఓట్లు రాబట్టుకుంటున్నారు. ఆనక యుద్ధప్రాతిపదికన నిరుద్యోగులకి న్యాయం చేయవలసిన విషయాన్ని మరుస్తున్నారు. ఇది ఇప్పటిది కాదు, నిరంతరం జరుగుతున్నదే!

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అనేక హామీలు ఇవ్వటం వల్ల, ఆనక వాటిని ఫుల్‌ఫిల్ చేయడానికి చేసే

**ఎన్నికల హామీల అమలు నేపథ్యంలో నిరుద్యోగులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఫలితంగా యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అస్సలు ఉద్యోగం వస్తుందా..? రాదా...? అనే హృదయవిదారక పరిస్థితి. చదవాలా..? వద్దా..? అనే సందిగ్ధత. రోజులు, నెలలు, సంవత్సరాలు కళ్ళముందే కరిగిపోతున్న పరిస్థితి. తలచుకుంటే భయం. అయినా రేపటి రోజు మీద చావని ఆశ. ఇక్కడ గమనించాల్సిందేమిటంటే జీవితంలో ఏ పరిస్థితి అయినా ఎక్కువకాలం ఉండదు. ఓర్పు అనేది చాలా కష్టంగా ఉంటుంది. కానీ దాని ప్రతిఫలం తీయగా ఉంటుంది.**



ప్రయత్నంలో నిరుద్యోగులను వెనుకకు నెట్టేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి నేపథ్యంలోనే యువత తీవ్రనిరాశకు గురవుతున్నారు. అస్సలు ఉద్యోగం వస్తుందా? రాదా? అనే హృదయవిదారక పరిస్థితి. చదవాలా? వద్దా? అనే సందిగ్ధ పరిస్థితి. సంవత్సరాలు, సంవత్సరాలు కళ్ళ ముందే కరిగిపోతున్న పరిస్థితి. తలచుకుంటే భయం. అయినా రేపటి రోజు మీద చావని ఆశ. ప్రిపరేషన్‌తో స్నేహం, పుస్తకంతో ప్రేమ తప్పదు. ఇదొక విచిత్ర సందిగ్ధ పరిస్థితి.

మీరు గమనించవలసినదేమంటే, జీవితంలో ఏ పరిస్థితి అయినా ఎక్కువకాలం ఉండదు. ఎంతటి గడ్డు పరిస్థితి అయినా ఒకదశ దాటిన తర్వాత మారిపోక తప్పదు. గడ్డుపరిస్థితిని సృష్టించిన ఆ దేవుడే అనంతరం మనలను అందనంత ఎత్తున పెడతాడు. ఇందు మూలముగా మనం మనలని ఒత్తిడికి గురి చేసుకోకూడదు. ఓర్పు అనేది చాలా కష్టంగా ఉంటుంది. కానీ మీకు తెలుసు. దాని ప్రతిఫలం తీయగా ఉంటుంది. గవర్నమెంట్ జాబ్ వస్తుంది. ఖచ్చితంగా వస్తుంది. కానీ ఎప్పుడు? ఇపుడున్న పరిస్థితులను బట్టి మనం చెప్పుకోవాలంటే ఒకటి-బలమయిన ఓర్పు ఉండాలి, జీవితంలో ప్రతిదానికి తొందర పడకూడదు, మెంటల్ బాలెన్స్‌ని పెంచుకోవాలి. ప్రశాంతంగా మనసుని పెట్టుకొని చదవాలి. చదివింది ఒకటికి రెండుసార్లు మననం చేయవలెను. ఇంతకన్నా చదివింది ఖచ్చితంగా నోట్సులో రాసుకోవాలి. చదివి వదిలేస్తే ఉపయోగం లేదు. మీరు రాత్రంతా నిద్ర కాచి చదివినా, లేక తెల్లవారుజామున లేచి చదివినా, అది నోట్సులో రాయకపోతే అంతా మాగ్జిమమ్ చీకటిలో కలిసిపోతుంది. కనుక చదవాలి, చదివింది రాయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్ష తేదీల కొరకే మనం సతమతమవుతున్నాం. "ఆ తేదీలు వచ్చేస్తాయి. అవి వెళ్ళిపోతాయి. కనుక మనం ఏదో పరీక్ష రాసేసాం, అమ్మయ్య, అయిపోయింది" అనుకునే వాళ్ళం కాదు కదా! గట్టిగా కొంచెం గట్టిగా పరీక్ష రాస్తాం కదా.

జీవితంలో స్థిరపడాలి కదా! అది ఎంతగా అంటే గవర్నమెంట్ జాబ్ సాధించి లక్షలాది ఆపన్న హస్తాలను ఆదుకునేందుకు. ఇది గుర్తించండి- ఇపుడు ఎ.పి.లో ఉన్న తేదీలు తెలియని గ్రూప్-2 పరీక్షకు ప్రతిరోజూ టెన్షన్ కాదు, ప్రతిరోజూ మీ ప్రిపరేషన్‌కి బంగారమే. మీరు పరీక్ష రాయబోయే తేదీలకు, ఇపుడున్న ఈ మధ్య కాలం ఎంతో విలువైనది. ప్రతి ఐదు నిమిషాలు కూడా మీకు ముఖ్యమే. తేదీలు ఎపిపిఎస్సీ ఇస్తుంది. మీరు ప్రిపరేషన్‌లో కాన్ఫిడెన్స్ ఇవ్వాలి. ఇక్కడ కాలం ముఖ్యం. ఒక్కసారి పరీక్ష తేదీలు ప్రకటించారా!, ఇక మీరు సబ్జెక్టు రివ్యూ చేసుకోవటం తప్ప మరేమీ చేయలేరు. వన్స్ డేట్స్ ఇచ్చారా! పరీక్షకు పెద్దగా సమయం ఇవ్వకపోవచ్చు కూడా! కనుక గంటలు కొట్టక ముందే మీరు సిద్ధమయిపోండి. రైలు బండి రావలసిన స్టేషన్‌కి ఖచ్చితంగా వచ్చి తీరుతుంది. కాకపోతే ఒక అరగంట లేటు. అంతే, అది వస్తుంది, వెళ్ళిపోతుంది. సిద్ధంగా ఉన్నవారిని ఎక్కించుకుంటుంది. మిగిలిన వారిని వదిలేసి వెళ్ళిపోతుంది.

పరీక్ష కూడా రైలుబండి వంటిదే. కనుక ఒకసారి రాపిడి చేసిన వేడివేడి వేళ్ళను కళ్ళకు రాసుకొని, ఉత్తేజంగా చదవండి. ఇపుడు ఉద్యోగం వస్తుందా? రాదా? మిమ్మల్నే ... చెప్పండి! ప్లీజ్!



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

పోటీ పరీక్షల ప్రత్యేకం
APPSC, TGPSC
Group-1, 2, DSC
Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. కింది వారిలో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?**

A. మనోజ్ మిట్టల్
B. అరుణ్ బన్సాల్
C. నలిన్ ప్రభాత్
D. చంద్రశేఖర్ కుమార్

**2. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2023 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా టాప్ 50 కాలుష్య నగరాలలో40 నగరాలు భారత్ లో ఉన్నట్లు పేర్కొన్నారు
2. 2023 లో అత్యంత వాయు కాలుష్యం కలిగిన దేశాలలో భారత్ నాలుగో స్థానంలో కలదు
3.దేశంలో వ్యాధి సంభవించే రేటు1990 లో లక్ష జనాభా కు 6.62% ఉండగా 2019 నాటికీ 7.7 % చేరింది
4. 2022 ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నివేదికలో దేశంలో అత్యధికంగా క్యాన్సర్ కేసులు నమోదవుతున్నటువంటి రాష్ట్రాలు వరుసగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ కలవు

A. 1,2 మాత్రమే B. 2,3 మాత్రమే
C. 3,4 మాత్రమే D. పైవన్నీ సరైనవి

**3. 2024-25 ఏప్రిల్-జులై లో నికర పన్ను ఆదాయం ఎన్ని లక్షల కోట్లుగా నమోదయింది?**

A. 7.15 B. 27.15
C. 15.7 D. 25.15

**4. దివ్యాంగుల కోసం నిర్వహించే పారా ఒలంపిక్స్ ను ఏ తేదీన పారిస్ లో ప్రారంభించారు?**

A. ఆగష్టు 27,2024
B. ఆగష్టు 28,2024
C. ఆగష్టు 26,2024
D. ఆగష్టు 29,2024

**5. ప్రముఖ రచయిత,సాహితీవేత్త, బేతవోలు రామ బ్రహ్మం 2024,ఆగష్టు 29 న కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డు అందుకున్నారు ఇది ఏ సంవత్సరానికి గాను ఈయనకు ప్రధానం చేశారు?**

A. 2020 B. 2023
C. 2024 D. 2021

**6. పారిస్ లో పారా ఒలంపిక్స్‌కు సంబంధించి ఈ కిందివానిలో సరైన వాటిని గుర్తించండి ?**

A.భారత దేశం మొత్తం 29 పతకాలు (7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్యాలు) సాధించింది.
B.భారత్ పతరాల పట్టికలో 18వ స్థానంలో నిలిచింది.
C.భారత దేశానికి మొత్తం వచ్చిన 29 పతకాలలో 17 ట్రాక్, ఫీల్డ్ విభాగంలోనే వచ్చాయి.
D. పైవన్నీ సరైనవి.

**7. పారిస్ లో పారా ఒలంపిక్స్ ముగింపు వేడుకలకు సంబంధించి ఈ కిందివానిలో సరైన వాటిని గుర్తించండి ?**

1.భారత్ తరఫున హర్విందర్‌సింగ్, ప్రీతిపాల్ పతాకధారులుగా వ్యవహరించారు.
2. పారిస్ మేయర్ అన్నె హిడాల్గో పారాలింపిక్స్ జెండాను అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ అధ్యక్షుడు అంద్రూ పార్సన్‌కు అందజేయగా, అతను లాస్ ఎంజెల్స్ మేయర్ కారెన్ బస్‌కు ఇచ్చారు.
3.ముగింపు వేడుకల్లో పారాలింపిక్స్ జెండాను అందుకున్న తొలి నల్లజాతి మేయర్‌గా కారెన్ నిలిచారు.
4.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయల్ మక్రాన్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
5. స్టేట్ డీ ఫ్రాన్స్ స్టేడియం వేదికగా పారాలింపిక్స్ ముగింపు వేడుకలు జరిగాయి.

A. 1,2,3 మాత్రమే B. 2,3,5మాత్రమే
C. 3,4,5 మాత్రమే D. పైవన్నీ సరైనవి

**8. ప్రపంచంలోనే తొలి న్యూ క్లియర్ క్లాక్‌ను ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.**

A. అమెరికా B. ఇండియా
C. ఆస్ట్రేలియా D. చైనా

**జవాబులు :**

| | | |
|---|---|---|
| 1) D | 2) C | 3) A |
| 4) B | 5) D | 6) D |
| 7) D | 8) A | |



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో బీసీ కాలనీ అందు కులమతాలకు అతీతంగా అన్ని కులాలు ఏకమై ప్రతి ఏటా వినాయకుని ఉత్సవాలకు ఘనంగా నిర్వహిస్తారు కొలకలూరు బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహానికి ఘనంగా పూజలు నిర్వహించి లడ్డు పాట పాడి గురువారం గ్రామమంతా ఊరేగించి యువకులు స్త్రీలు ఉత్సాహంగా ఆటపాటలతో సంతోషాలను వ్యక్తపరుస్తూ కొమ్మ మూరి కాలవందు నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో నూతక్కి స్వరాజ్ వర్మ నూతక్కి అవినాష్ గమ్మిడి రామకృష్ణ కుమార్ సురేష్ కామేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

### 15న ఆచార్య బేతవోలు రామబ్రహ్మం కు విశ్వనాథ సత్యనారాయణ పురస్కారం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ స్వామి కళావేదికపై అజో.విభో. కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత, నృత్య, సాహిత్య నాటక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జాతీయ సాహితీ పురస్కారంతో సత్కరించనున్నట్లు సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్ తెలిపారు. ఈ సన్మాన సభలో పలువురు సాహితీవేత్తలు పాల్గొంటారన్నారు.

## కస్టమ్స్, జీఎస్టీ శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు ' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్




**గుంటూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ లోని పలు కస్టమ్స్, జీఎస్టీ శాఖా కార్యాలయాలలో ' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇది ఈ నెల 12 నుండి 19 వ తేదీ వరకు కొనసాగుతుంది. కస్టమ్స్, జీఎస్టీ శాఖలలోని అన్నీ విభాగాలకు చెందిన అధికారుల నుండి వరద బాధితులకు అవసరమయ్యే మందులు, దుప్పట్లు, సబ్బులు, హాండ్ వాష్ లు, మస్కిటో కాయిల్స్, స్ప్రేలు, సర్ఫ్ లు, క్లీనింగ్ లిక్విడ్ లు, శానిటరీ సామాగ్రి తదితర వస్తువులు బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ ద్వారా సేకరిస్తారు. ఈ విధంగా ఎనిమిది రోజుల పాటు ఉద్యోగుల నుండి సేకరించిన వస్తు సామాగ్రి ని కిట్ ల రూపంలో వరద బాధితులకు పంపిణీ చేస్తారు.గుంటూరు కన్నవారితోట లోని కేంద్ర జీఎస్టీ ప్రధాన కార్యాలయం లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆ శాఖ కమిషనర్ సాధు నరసింహారెడ్డి బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమాన్నిలాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ..విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు అధికారులు మరియు సిబ్బందిని ప్రోత్సహించడమే ఈ చొరవ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. విజయవాడ వరద ప్రాంతాలలో రెండు రోజులపాటు కస్టమ్స్, జీఎస్టీ శాఖ నిర్వహించిన రెస్క్యూ మరియు రిలీఫ్ ఆపరేషన్ లో చురుకుగా పాల్గొన్న ఉద్యోగులకు, విద్యా వాలంటీర్లకు ఈ సందర్భంగా కమిషనర్ ప్రశంసాపత్రాలు ఇచ్చి, సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎన్. మధుసూదన రెడ్డి, జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగరాజు, రవికుమార్ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాట యోధుని కోల్పోయాం: జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నిరంతరం ప్రజా సమస్యల పై గళం ఎత్తిన వామపక్ష పోరాట యోధున్ని భారతదేశం కోల్పోయిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గుర్తింపు పొందిన నేత అంతర్జాతీయ విషయాలపై పట్టువున్న నేత సీతారామ్ ఏచూరి అని కొనియాడారు. పేదల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వామపక్ష మేధావి, మత ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోరాదని పోరాడినాడని సెక్యులర్ భావాల వ్యాప్తికి 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరం కృషి చేసినారని తెలిపారు. విద్యార్థి ఉద్యమ నేతగా 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యునిగా, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కృషి చేసిన సీతారాం ఏచూరి మరణం పట్ల సంతాపం తెలియజేశారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షుడు గా, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శిగా, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యునిగా అవిరళ కృషి చేశారన్నారు. 2004లో కేంద్ర సంకీర్ణ ప్రభుత్వంలో కామన్ మినిమం ప్రోగ్రాం రూప కల్పన చేశారన్నారు. తెలుగువాడైన సీతారాం ఏచూరి మద్రాస్ లో జన్మించి, ఢిల్లీలో ఉన్నత విద్యను అభ్యసించి, వామపక్ష ఉద్యమానికి అగ్ర భాగాన నిలిచారన్నారు. తాను మరణించే ముందు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ దొడ్డి దారిన ఆర్ఎస్ఎస్ భావ జాలం గల 42 మంది సివిల్ సర్వెంట్లను ఎంపిక చేసుకున్నారని విమర్శించారు. ప్రముఖ రచయితగా, జర్నలిస్టుగా కృషి చేస్తూ క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్, సోషలిజమ్ ఇన్ చేంజింగ్ వరల్డ్ ,కమ్యూనిజమ్ వర్సెస్ సెక్యులరిజం లాంటి పుస్తకాలు రచించారని తెలిపారు . 1990లో ఆంధ్రప్రదేశ్ లో జన విజ్ఞాన వేదిక ఏర్పాటు లోను, అక్షరాస్యత ఉద్యమంలోను మద్య వ్యతిరేక ఉద్యమంలోనూ సీతారాం ఏచూరి అనేక సూచనలు సలహాలు ఇచ్చినారని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్లపై అక్రమ ర్యాంపులు తొలగిస్తాం

### గుంటూరు కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** డ్రైన్ల ఆక్రమణలు, రోడ్ల మీదకు ర్యాంప్ లు నిర్మాణం చేస్తే వర్షాలు వచ్చినప్పుడు నీరు వెళ్లడానికి మార్గం లేక ఇళ్లల్లోకి వస్తుందని, కనుక ప్రజలు తమ ఇళ్లు, షాప్ ల ముందు డ్రైన్ల పై ఆక్రమణలు ఏర్పాటు చేయవద్దని విజయవాడ 62వ డివిజన్ పర్యవేక్షణ అధికారి, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. గురువారం విజయవాడ 62వ డివిజన్ లోని ప్రధాన రహదారుల వెంబడి డ్రైన్ల ఆక్రమణలను 2వ రోజు జెసిబిలతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ 62వ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారుల్లో వెంబడి మేజర్ డ్రైన్ల పై ఆయా వ్యాపార సంస్థలు ర్యాంప్లు, వివిధ వ్యాపార అవసరాలకు ఆక్రమణలు చేయడం వలన ఇటీవల కురిసిన వర్షానికి నీరు చుట్టు పక్కల లోతట్టు ప్రాంతాల్లో చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. బుధవారం నుండి డివిజన్ పరిధిలో మేజర్ డ్రైన్ల పై ఆక్రమణలు, ర్యాంప్ లను జెసిబితో తొలగిస్తున్నామన్నారు. ప్రజలు డ్రైన్ల ఆక్రమణ చేయకుండా సహకరించాలని కోరారు. డివిజన్ పరిధిలో వరద నీరు బెయిల్ అవుట్ అయిన ప్రాంతాల్లో మెగా పారిశుధ్య పనులను ప్రజారోగ్య కార్మికులు చేపడుతున్నారని, ఇళ్లు శుభ్రం చేసుకునే ప్రజలు వ్యర్థాలను రోడ్ల మీద వేయకుండా అందుబాటులోని ప్రజారోగ్య కార్మికులకు అందించాలన్నారు. అతి త్వరలో డివిజన్ ని సాదారణ పరిస్థితికి తీసుకురావడానికి విశేష కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## వైభవంగా వినాయకుని నిమజ్జన మహోత్సవం



**తుళ్లూరు మేజర్ న్యూస్:** రాజధాని అమరావతి లోని మండల కేంద్రం తుళ్లూరు పరిసర ప్రాంతాల్లో ఆదిదేవుడైన వినాయకుడి నిమజ్జనం ఉత్సవాలు మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు గురువారం ప్రతి గ్రామంలో వినాయకుడి 5వ రోజు సందర్భంగా వినాయక భక్త కమిటీ నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడిని నిమజ్జనం మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయక నిమజ్జన మహోత్సవాన్ని భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా తుళ్లూరు గొల్ల గొంది సెంటర్ ,పద్మశాలి కాలనీ, అయ్యన్న చెరువు తదితర ప్రదేశాల్లో కొలువై ఉన్న వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్త కమిటీ ఎంతో వేడుకగా నిర్వహించాయి. కోలాటాలు కనకతప్పట్లు బాణాసంచా పేలుస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం మహోత్సవంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని శాఖమూరు నేలపాడు దొండపాడు మందడం పెదపరిమి తదితర గ్రామాల్లో అత్యంత ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తుళ్లూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మకు నివాళి



**గుంటూరు, మేజర్ న్యూస్:** చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ మృతి చెందడంతో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ,గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి గురువారం సంతాపం తెలిపారు. చిలకలూరిపేటలోని ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

## అన్నదానంకు ఆర్థిక సాయం

**గుంటూరు, మేజర్ న్యూస్:** గణపతి మహోత్సవాలు సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకుడు మాగంటి సుధాకర్ యాదవ్ 30, 25, 28, 29 వ వార్డుల్లో గురువారం పర్యటించారు. గణేష్ మండపాలలో అన్నదాన కార్యక్రమం నిమిత్తం మండపానికి రూ.10 వేలు చొప్పున సుమారుగా 20 మండపాలకు డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు జనసేన ప్రెసిడెంట్ దాసరి వెంకటేశ్వరరావు, 29వ వార్డుపసుపులేటి నరసింహారావు, 25 వ వార్డు మామిడి రామారావు, జిల్లా సమన్వయకర్త శ్రీపతి భూషయ్య, 30 వ వార్డు కోరంగి శ్రీనివాసరావు, యడ్లపల్లి సాంబశివరావు గారు ఎర్రబోతుల శివ, దుర్గా నాయక్ సుధాకర్, 29వ వార్డు సుభాని, కిరణ్, బిజెపి నాయకులు కాశి బాలసుబ్రమణ్యం, ఖరీదు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

### రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం విజ్ఞప్తి.

**గుంటూరు,మేజర్ న్యూస్ :** పంచభూతములు అనగా భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, బ్రహ్మ విష్ణు, మహేశ్వరుడు, ఇంద్రుడు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు మరి ఏ ఇతరములు లేని సర్వశూన్యమైన కల్పాది యందు అఖండ తేజోమయంబైన అట్టిఅకార ఉకార మకార సంయుక్తంబై పుట్టి ప్రణవం నుండి దశవిధ నాదంబులు జన్మించే ఆనాధముల కలయికచే ఒక మహా జ్యోతిర్మయకారంబుగా ప్రకాశించెను ఆయనే శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుడు అని ఆ భగవంతుని యజ్ఞ మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగలాగా ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ విశ్వ, బ్రాహ్మణ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 2016 నుండి విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు తెలియజేశారు. అమరావతి రాజధానిగా వెలుగొందాలని 2017 సంవత్సరంలో ఆదోని నుండి విశ్వకర్మ భగవానుడు గాయత్రీ మాత విగ్రహాలను తీసుకొని వచ్చి కృష్ణా నది ఒడ్డున మూడు రోజుల ఘనంగా 109 మంది (పురోహితులు) రిత్వికులతో యజ్ఞ మహోత్సవాలు నిర్వహించినట్లు తెలియజేశారు. అప్పటి ప్రభుత్వ పక్షాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రులు పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొనటం జరిగిందని తెలిపారు. తదుపరి 2019 సంవత్సరంలో సెప్టెంబర్ 17 తేదీన గుంటూరు మహానగరంలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణంలో 1000 మంది పుణ్య దంపతులతో యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆరోజు గుంటూరు పట్టణంలో 20 సెంటీ మీటర్ల వర్షపాతం ఒక గంటలోనే కురిసినట్లు హనుమంతరావు తెలియజేశారు.

## ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులు



**తెనాలి టౌన్ న్యూస్:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని నేటితరం విద్యార్థులకు, ఉపాధ్యాయులే మార్గదర్శకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పుస్తక వ్యాపార రంగంలో విశేష అనుభవం కలిగిన, శ్రీ లలిత అండ్ కో, బుక్స్ అండ్ స్టేషనరీ, వారి ఆధ్వర్యంలో, శ్రీమతి దొడ్డపనేని ఇందిరా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న 6గురు ఉత్తమ ఉపాధ్యాయునులను, సత్కరించి వారికి ఘన సన్మానం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పదనాన్ని పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించారు. ముఖ్య అతిధులుగా,తెనాలి మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ, కొడవటిగంటి సుబ్రహ్మణ్యం, పోతావజుల పురుషోత్తమశర్మ, విచ్చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన. 1)శాఖమూరి రాజ్యలక్ష్మి. 2) గంట సంధ్యారాణి. 3)వక్కలగడ్డ వెంకట రాజ్యలక్ష్మి. 4)చిమిరాల లక్ష్మీ ప్రియ. 5) వంగిపురపు పావని. 6)గన్నవరపు నాగవేణిలను, పలువురు అభినందించారు.